క్లుప్తంగా

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన నివాసంలో వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బీరెడ్డి సల్మాన్ రెడ్డి, డైరెక్టర్లు చిలివేరి సత్తయ్య, పాచవేని నాగరాజుతోపాటు సుమారు 20 మందితో పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వవిప్ శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

'ఆది'కి ఆహ్వాన పత్రిక అందజేత

కోనరావుపేట మండలం వట్టిమల్లలో ఈనెల 17నుంచి ప్రారంభమయ్యే రేణుకా ఎల్లమ్మ సిద్ధోగం వేడుకలకు హాజరుకావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను వట్టిమల్ల గౌడ సంఘం నాయకులు ఆహ్వానపత్రిక అందజేశారు. వారి వెంట తెచ్చిన ఎల్లమ్మ గడను కాసేపు ఎత్తుకొని ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

వైభవంగా సిద్ధోగం వేడుకలు



పూజల్లో పాల్గొన్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాలలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ సిద్ధోగం వేడుకలు గురువారం వైభవంగా ఆరంభమయ్యాయి. జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, గ్రామస్తులు బత్తిని శ్రీనివాస్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ధర్మగుండంలోని మురుగునీరు తొలగింపు



వేములవాడ: రాజన్న ఆలయంలోని ధర్మగుండాన్ని అధికారులు గురువారం ఖాళీ చేయించారు. మురికినీటితో నిండిపోయిన ఈ ధర్మగుండం వద్ద దుర్వాసన వస్తుండడంతో మొత్తం నీటిని ఖాళీ చేయించారు. కొబ్బరిముక్కలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర చెత్తను తొలగిస్తున్నారు.

ప్రొసీడింగ్స్ అందజేత

వేములవాడరూరల్: వేములవాడ అర్బన్ మండలంలోని అనుపురం గౌడ సంఘానికి రూ.3 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని జెడ్పీటీసీ మ్యాకల రవి అందజేశారు. మాజీ సర్పంచ్ వెంకటరమణారావు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

భూమిపూజ

తంగళ్లపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు జెడ్పీటీసీ పూర్మాని లింగారెడ్డి భూమిపూజ చేశారు. ఇందిరమ్మకాలనీలో బోరు మోటారు ప్రారంభం, గోపాల్‌రావుపల్లెలో ఓపెన్ జిమ్ బోరు మోటారుకు భూమిపూజ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పూర్మాని రాంలింగా రెడ్డి, గడ్డం మధుకర్ (ఫోటు), చుక్క రాజశేఖర్, మిరాల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఎల్లారెడ్డిపేట: స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ మండలంలోని హరిదాస్‌నగర్‌లో రూ.5లక్షలతో చేపట్టిన డ్రెయినేజీ పనులు, నారాయణపూర్ హైస్కూల్‌లో రూ.9లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదులు, ప్రగతి భవన్, ఆరోగ్య ఉప కేంద్రం పనులకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ అపేరా సుల్తానా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు లత, నమి లి కొండ లత, మాజీ జెడ్పీటీసీ ఏలూరి రాజ య్య, నాయకులు కొండాపురం శ్రీనివాస్ రెడ్డి, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, విజయారెడ్డి, అంజయ్యగౌడ్, బాల్‌రెడ్డి, షేక్‌గౌస్, గిరిధర్‌రెడ్డి, నా రా యణపూర్ ఉపసర్పంచ్ మహేందర్, పట్టణ అధ్యక్షుడు చెన్నిబాబు, కొండాపూర్ శ్రీని వాస్‌రెడ్డి, శ్రీని వాస్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, మల్లారెడ్డి, రఫీక్, రాంచంద్రం, రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని లక్ష్మీపూర్‌లో కామ్రేడ్ సింగిరెడ్డి భూపతిరెడ్డి స్థూపానికి గురువారం సీపీఐ నాయకుల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, నాయకులు పంతం రవి, కడారి రాములు, సోమ నాగరాజు, చంద్రకళ, అనురాధ, మమత, రాజవ్వ, బాలమణి, చందు, రాజేందర్, బాలమల్లు, రాజు, కొమురయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ కమిటీ'లతో బడుల్లో వసతులు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి
- కలెక్టర్లతో రివ్యూ నిర్వహించిన సీఎస్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి, అధికారులు

సిరిసిల్ల: 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల'తో ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి గురువారం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పి.గౌతమి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రతి పాఠశాలకు 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల'ను సత్వరమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీలో మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, పాఠశాల హెచ్‌ఎం మెంబర్ కన్వీనర్‌గా ఉంటారని వివరించారు. గ్రామాల్లో రెండు, మూడు మహిళా సంఘాలు ఉంటే పాఠశాలకు దగ్గరగా ఉన్న మహిళా సంఘానికి మొదటి సంవత్సరం అవకాశం కల్పించాలని సూచించారు. కమిటీ అధ్యక్షులు, మెంబర్ కన్వీనర్ కలిసి పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేస్తారని, రెండేళ్లపాటు పాఠశాల నిర్వహణ కమిటీ ఉంటుందని, అమ్మ పాఠశాల నిర్వహణ కమిటీకి ప్రత్యేక బ్యాంక్ ఖాతా ప్రారంభించాలని సూచించారు.

వసతుల బాధ్యత కమిటీలదే..

బడిలో మౌలిక వసతులు కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని సీఎస్ తెలిపారు. యూడీఐఎస్ఈ-2023 వివరాల ప్రకారం బడుల్లో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరు చేసి జిల్లా సమాఖ్యకు అప్పగించాలన్నారు. పాఠశాల కమిటీల వద్ద రూ.25వేల వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, మిగిలిన పనులు జిల్లా సమాఖ్యకు కేటాయించాల్సి ఉంటుందని తెలిపారు. డీఈవో రమేశ్‌కుమార్, డీఆర్‌డీవో శేషాద్రి, సీపీవో శ్రీనివాసాచారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వినోద్‌కుమార్, మైనింగ్ ఏడీ రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



సిరిసిల్ల టౌన్: జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిందం కళ



వీర్నపల్లి: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సిరిసిల్లటౌన్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, డీఈవో రమేశ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో భయం వీడాలన్నారు. విద్యార్థుల ఆటపాటలు ఆహూతులను అలరించాయి. కౌన్సిలర్ రెడ్డినాయక్, హెచ్‌ఎం భాగ్యరేఖ, శ్రీనివాస్, తిరుపతి, మోతీలాల్ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

వీర్నపల్లి: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అందరినీ అలరించాయి. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండలంలోని వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రిటైర్డ్ ఎంఈఓ సీ. రామరాజు విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు తదితర వస్తువులు వితరణగా అందించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

గంభీరావుపేట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీ చైర్మన్ వెంకటి యాదవ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మల్లిఖార్జున స్వామి కల్యాణం

ముస్తాబాద్: మండలంలోని తెర్లుమద్దిలో శ్రీ మల్లిఖార్జునస్వామి ఆలయ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం ముగిశాయి. స్వామివారి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ కృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యాదవులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఒగ్గు కళాకారులు స్వామివారి లగ్నపట్నం వేసి కథ చెప్పారు. యాదవ సంఘం అధ్యక్షుడు బత్తుల మహేశ్, మాజీ సర్పంచ్‌లు కిషన్‌రావు, కృష్ణ, పర్శరాములు, మల్లేశ్, శ్రీకాంత్, సాయి, విష్ణు, అశోక్, అంజి, వేణు తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న కేకే మహేందర్‌రెడ్డి

సంక్షిప్త వార్తలు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ముస్తాబాద్: మండలంలోని ఆవునూర్ మానేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గురువారం పట్టుకున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

సిరిసిల్లటౌన్: గౌడ అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించారు. సిరిసిల్ల పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. హెచ్‌ఎం విష్ణు, నాయకులు కృష్ణప్రసాద్, శ్రీధర్‌గౌడ్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

గంభీరావుపేట: మండలంలో పలు కులసంఘాల భవన నిర్మాణాల అభివృద్ధి పనులకు గురువారం బీజేపీ నాయకులు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌యాదవ్, మండలశాఖ అధ్యక్షుడు అశోక్, పాల్గొన్నారు.

'బోర్డు తొలగించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'

కోనరావుపేట: మండలకేంద్రంలో మున్నూరుకాపు సంఘానికి సంబంధించిన బోర్డును తొలగించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోనరావుపేట శివారులోని వైన్స్ పక్కన 2.18 గుంటల స్థలం మున్నూరుకాపు సంఘానికి ఉండగా, అందులో మండలశాఖ అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు ఆధ్వర్యంలో ఈనెల 11న బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బోర్డును గ్రామానికి చెందిన దండు శ్రీనివాస్ బోర్డు తొలగించాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఎస్సై ఆంజనేయులుకు ఫిర్యాదు చేశారు.

ముస్తాబాద్ కార్యదర్శిగా రాజు

ముస్తాబాద్: మండలంలోని తుర్కపల్లి పంచాయతీ కార్యదర్శి రాజును ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేస్తూ కలెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ముస్తాబాద్ ఎంపీవో ఆరీఫ్‌ను ఇల్లంతకుంటకు బదిలీ చేశారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు ముస్తాబాద్ ఇన్‌చార్జి ఎంపీవోగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

కాంగ్రెస్‌లో చేరిక

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ లత గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల లత ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

రుద్రంగి: మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రం శివారులోని కేశవ పెరుమాండ్ల గుట్ట ప్రాంతంలో గురువారం పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.20,080 నగదు, 4 బైక్‌లు, 7 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

గంభీరావుపేట(సిరిసిల్ల): మండలంలోని సముద్ర లింగాపూర్‌లో ఓ ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళితే.. మోతె స్వాతి తన ఇద్దరు కూతుళ్ల చదువుకుంటున్న ఎల్లారెడ్డిపేటలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో బుధవారం రాత్రి జరిగిన ఫెస్టివల్ ఫంక్షన్‌కు వెళ్లింది. గురువారం తెల్లవారుజామున దాదాపు మూడు గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండటాన్ని గమనించారు. ఇంట్లోని దాదాపు 13 తులాల బంగారం, 12 తులాల వెండి, రూ.50వేల నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

ఎస్పీకి రైతు ఫిర్యాదు

చందుర్తి(వేములవాడ): పంటపొలాలకు వెళ్లే దారిని కబ్జాచేసి, అడ్డుకుంటున్న రైతుపై చర్యలు తీసుకోవాలని మండలంలోని ఎన్గల్‌కు చెందిన లింగంపల్లి హన్మండ్లు ఎస్పీ అఖిల్ మహాజన్‌కు ఫిర్యాదు చేశారు. ఏళ్లనాటి దారిని సదరు రైతు కబ్జా చేశాడని, కులసంఘం పెద్ద మనుషులు చెప్పిన వినకుండా, తమను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. దీనిపై ఎస్సై శ్రీకాంత్‌ను విచారణ చేపట్టి వెంటనే నివేదిక అందించాలని ఆదేశించడంతో గురువారం సాయంత్రం ఎస్సై శ్రీకాంత్ దారిని పరిశీలించారు.

సమస్యలు పరిష్కరించాలి

ముస్తాబాద్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నామాపూర్ ఆదర్శపాఠశాల ఎదుట ఉపాధ్యాయులు ఆందోళన చేపట్టారు. భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ప్రభుత్వం మోడల్‌స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. జీరోవన్ జీరో సాధన సమితి బాధ్యులు మాట్లాడుతూ ప్రతినెలా వేతనాలను 15 వరకు చెల్లిస్తున్నారని, దీంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. రాజు, బసవయ్య, ప్రవీణ్, నర్సింలు, శరత్ పాల్గొన్నారు.

19న హుండీల లెక్కింపు

సిరిసిల్లటౌన్: జిల్లా కేంద్రంలోని ఆలయాల హుండీలు ఈనెల 19న లెక్కిస్తున్నట్లు ఈవో మారుతీరావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు పోచమ్మ ఆలయం, 11.30 గంటలకు శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి, మధ్యాహ్నం ఒంటి గంటకు విశ్వనాథస్వామి, మధ్యాహ్నం 2.30 గంటలకు శివసాయిబాబా ఆలయంలో హుండీల లెక్కింపు ఉంటుదని భక్తులు పాల్గొనాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట(రాజన్న సిరిసిల్ల): మహాత్మా జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు ఎల్లారెడ్డిపేట కళాశాల ప్రిన్సిపాల్ కే. వీర ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 సంవత్సరానికి గాను జనరల్ డిగ్రీ, సీబీసీఎస్ విధానంలో బీఎస్సీ–ఎంపీసీఎస్, బీఎస్సీ–బీజెడ్‌సీ, బీకాం–సీఏ కోర్సుల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన విద్యార్థులు ఏప్రిల్ 12లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 28న ఉంటుందని, మరిన్ని వివరాలకు 040–23328266 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

రాజన్న ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులకు సన్మానం



ఫెస్టివల్ కమిటీ సభ్యులను సన్మానించిన ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్

వేములవాడ: రాజన్న ఆలయంలో ఈనెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతానికి కృషిచేసిన ఉత్సవ కమిటీ సభ్యులను ఆలయ ఈవో కృష్ణప్రసాద్ సత్కరించారు. మూడు రోజుల కోసం ఉత్సవ కమిటీ నియమింపబడిన విషయం తెలిసిందే. ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ శర్మ, ఏఈవోలు శ్రీనివాస్, జయకుమారి, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, ఈవో సీసీ ఎడ్ల శివసాయి ఉన్నారు.

ఠాణా ఎదుట తాగుబోతు హల్‌చల్


- సిరిసిల్లలో అర్ధరాత్రి వీరంగం

సిరిసిల్లటౌన్: అర్ధరాత్రి ఓ తాగుబోతు సిరిసిల్ల ఠాణా ఎదుట హల్‌చల్ చేశాడు. పీకల దాకా మద్యం తాగిన యువకుడు బుధవారం రాత్రి 1.30 గంటలకు సిరిసిల్ల ఠాణా వద్దకు చేరుకున్నాడు. ఏమైందో కాని నగ్నంగా గంటసేపటి వరకు హంగామా సృష్టించాడు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం మేనీరు గ్రామానికి చెందిన జైపాల్ మద్యం మత్తులో ఠాణా ఎదుట నడిరోడ్డుపై వీరంగం సృష్టించాడు. పోలీసులు వారి భాషలో నచ్చజెప్పి పంపించినట్లు సమాచారం. ఈ సంఘటనకు సంబంధించిన వీడియో గురువారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

విశ్వ బ్రాహ్మణులను విస్మరించిన సర్కారు

సిరిసిల్లటౌన్: ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణులను విస్మరించడం విడ్డూరమని జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్యసంఘం అధ్యక్షుడు చందనగిరి గోపాల్ అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన 16 కులాలకు చెందిన కార్పొరేషన్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించగా విశ్వ బ్రా హ్మణులకు మరవడం సరికాదన్నారు. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు సత్యం, రమేశ్, రమేశ్, ఆంజనేయులు, రవీందర్, రామచంద్రం,లక్ష్మణ్, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి



చందుర్తి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్ అన్నారు. మండలంలోని రామారావుపల్లె, సనుగు ల, కిష్టంపేట, చందుర్తిలో సీసీ రోడ్లు, ప్రహరీల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నియోజక వర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి బొజ్జ మల్లేశం, సనుగుల సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు ముస్కు ముకుందరెడ్డి, నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్తయ్య, ఎంపీటీసీ సభ్యులు మ్యాకల గణేశ్ రామరావుపల్లె మాజీ సర్పంచ్ ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, ఏగోలపు కిష్టస్వామి గౌడ్, బొల్లపల్లి చిరంజీవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సిరిసిల్ల టౌన్: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు



వేములవాడ : రెడ్డి సంఘం ఆధ్వర్యంలో..

సిరిసిల్లటౌన్: పద్మశాలీ కులస్తుల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేశారని హర్షిస్తూ ఆసామాజిక వర్గం పెద్దలు గురువారం సిరిసిల్లలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. గాంధీచౌక్‌లో పట్టణ పద్మశాలీ సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ముఖ్యనాయకులు మండల సత్యం, యెల్లె లక్ష్మీ నారాయణ, గుండ్లపెల్లి గౌతం, బూట్ల నవీన్, రాపెల్లి కల్యాణ్, ఆడెపు చంద్రకళ, వనిత, గుజ్జె తార తదితరులు పాల్గొన్నారు. మేర కులసంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. శేషగిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: రాష్ట్రంలోని 16 కులాలకు కార్పొరేషన్లు ప్రకటించడంతో వేములవాడలో రాజన్న ఆలయం ముందు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మున్నూరుకాపు సంఘం నాయకులు తెలంగాణచౌక్‌లో క్షీరాభిషేకం చేశారు. పద్మశాలీ సంఘం నాయకులు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ నివాసానికి చేరుకొని ఆయనను ఘనంగా సన్మానించారు.

గంభీరావుపేట:

గంభీరావుపేట: మండలకేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పలు కులసంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు హమీద్, పట్టణశాఖ అధ్యక్షుడు రాజుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, ఎంపీటీసీ పర్శరాములు, నాయకులు ఎర్ర నర్సయ్య, నుస్రతుల్లా హుస్సేన్, భూమయ్య, సురేశ్, భాస్కర్, లచ్చయ్య, రాజిరెడ్డి, నర్సింలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మండల రెడ్డి సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిసంఘ భవనంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

కోనరావుపేట: మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మండలశాఖ అధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఎల్లయ్య, దండు విష్ణు, మల్లారెడ్డి, రాజారాం, రాజు, ప్రదీప్, అన్నిగ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

కార్పొరేషన్లతో కుల సంఘాల అభివృద్ధి

ఎల్లారెడ్డిపేట: కులసంఘాల అభివృద్ధికి కుల కార్పొరేషన్లు ఎంతగానో దోహదపడతాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య పేర్కొన్నారు. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు షేక్ గౌస్ మాట్లాడుతూ 16 కుల సంఘాలకు ఒకేసారి కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి: మండలకేంద్రంలో మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి సంది తిరుపతిరెడ్డి, వన్నెల రమణారెడ్డి, గుడి రాజశేఖర్ రెడ్డి, డబ్బు వెంకటరెడ్డి, గడ్డం తిరుపతిరెడ్డి, ఎమిరెడ్డి సురేందర్‌రెడ్డి, నిమ్మ వినోద్‌రెడ్డి, భరత్ రెడ్డి, గంగారెడ్డి, పోరెడ్డి మల్లారెడ్డి, లచ్చిరెడ్డి, దినేశ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మాధవరెడ్డి, ద్యావ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బోరుతో ప్రైవేట్ వాటర్‌ప్లాంట్



బీవైనగర్‌లో ప్రభుత్వ బోరు ద్వారా నడిపిస్తున్న ప్రైవేట్ వాటర్‌ప్లాంట్

సిరిసిల్లటౌన్: ప్రభుత్వ బోరు ద్వారా ప్రైవేటు వాటర్‌ప్లాంటు నిర్వహించడం సిరిసిల్లలో వివాదాస్పదమైంది. బీవైనగర్‌లో మున్సిపల్ ద్వారా ప్రజల అవసరాల కోసం ఐదేళ్ల క్రితం పవర్‌బోరు వేశారు. జెండా రోడ్డులోని వాటర్‌ప్లాంట్ యజమాని నిబంధనలకు విరుద్ధంగా ప్లాంటు నిర్వహించడమే కాకుండా ప్రభుత్వ పవర్‌బోరు ద్వారా నీరును వినియోగిస్తూ ప్రైవేటుగా అమ్ముకుంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎండాకాలం ప్రజలు నీటిగోసతో అల్లాడుతుంటే మున్సిపల్ బోరును యజమాని ఒక్కరే వినియోగిస్తూ ప్రజలకు నీరు ఇవ్వడం లేదన్నారు. బోరుపై ప్లాస్టిక్ కవర్లు కప్పి ప్లాంటుకు మాత్రమే నీటిని వినియోగిస్తున్నారని మున్సిపల్ అధికారులు, పాలకులకు తెలిసి కూడా మిన్నకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించాలి

చందుర్తి: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేయాలని చందుర్తి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బొగ్గారపు శంకర్ అన్నారు. చందుర్తి ప్రాథమిక పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరుపట్టికను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్రుర్తి లక్ష్మీనారాయణ, ఉపాధ్యా యులు కట్కూరి ముఖేశ్, రవి, మమత, స్వప్న తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



వేములవాడ రూరల్: చెక్కపల్లిలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న జక్కుల తిరుపతి

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని పలు గ్రామాలకు ఎంపీ బండి సంజయ్ తన ఎంపీ కోటా నుంచి నిధులు మంజూరు చేశారు. వట్టెంలలో మహిళా సంఘం భవనం నిర్మాణం, చెక్కపల్లి గ్రామ కబడ్డీ క్రీడా కారులకు సింథటిక్ కోట్ మ్యాట్ కోసం రూ.3 లక్షలు, రెడ్డి కమ్యూనిటీ హాల్ కోసం రూ.3 లక్షలు మంజూరు చేయగా ప్రొసీడింగ్స్ కాపీలను బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి వారికి అందజేశా రు. బీజేపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్ గౌడ సంఘ భవనానికి ఎంపీ నిధులు రూ. 3లక్షలు మంజూరయ్యాయి. మంజూరు ఉత్తర్వులను బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు పొన్నాల తిరుపతిరెడ్డి సంఘ ప్రతినిధులకు అందించారు. బుగ్గారెడ్డి, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి, రాజు, సాయిలు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలంలో అసంపూర్తి పనులకు ఎంపీ బండి సంజయ్ ఎంపీ కోటానుంచి నిధులు మంజూరు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ముస్తాబాద్ రూ.12 లక్షల విలువైన ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ముస్తాబాద్‌లోని మార్కండేయ భవన్ మిగులు పనులకు రూ.3లక్షలు, రెడ్డి సంఘం మిగులు పనులకు రూ.3లక్షలు, చిప్పలపల్లిలో రెడ్డి సంఘానికి రూ.3లక్షలు, పోతుగల్‌లో మహిళా భవనానికి రూ.3లక్షల మంజూరు పత్రాలను ఆయా సంఘాల బాధ్యులకు అందజేశారు. రూ.12లక్షలతో మిగులు పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని అంజాగౌడ్ పేర్కొన్నారు. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గూడూరి భరత్, పట్టణాధ్యక్షుడు తడుక బాలకిషన్, సంతోష్‌రెడ్డి, సత్యం, లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

వీర్నపల్లి : మండలంలోని వన్‌పల్లిలో అభివృద్ధి పనులకు బీజేపీ మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి మంజూరు పత్రాలను సంఘనాయకులకు అందజేశారు. రామ లక్ష్మణ దేవాలయం కమ్యూనిటీహాల్‌కు రూ.3లక్షలు, రెడ్డి సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌కు రూ.3 లక్షలు, శాంతి నగర్‌లో సేవాలాల్ టెంపుల్ కమ్యూనిటీ హాల్‌కు రూ.3లక్షల మంజరైనట్లు తెలిపారు. శాడ దేవేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, గోగు రాజీ రెడ్డి, ద్యావ జైపాల్ రెడ్డి, నర్సారెడ్డి, శ్రీనివాస్, నూనె రాజు, వెంకట రాములు, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంపీ బండి సంజయ్ నిధులు మంజూరు చేయించారని బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్‌రావు తెలిపారు. మరిమడ్లలో ఉపాధిహామీ పథకంలో రోడ్ల నిర్మాణానికి రూ.12 లక్షలు, మాల కమ్యూనిటీ హాల్‌కు ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.3లక్షలు, నాగారంలో ఎరువుల గోదాంకు రూ.5లక్షలు, ధర్మారం ఎరువుల గోదాంకు రూ.3లక్షలు, కొలనూర్‌లో రూ.12 లక్షలు సీసీరోడ్లకు, ఎనిమిది గ్రామాల్లో హైమాస్ట్ లైట్ల కోసం రూ.8 లక్షలు మంజూరయ్యాయన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా:
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899